ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 355 | పేజీలు: 4 | వెల: రూ.3/- | బుధవారం 2 ఏప్రిల్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

### సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్
### బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
### పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఏ ఎంపీలకు ఆదేశం




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఏకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఏ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్ధంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో

..మిగతా 2లో



### తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా

# బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ

### కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు
### ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
### రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసీఆర్ చర్చ

**గజ్వేల్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం

..మిగతా 2లో

# బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం



### హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి
### మంత్రులతో సీఎం రేవంత్ సమీక్ష
### విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
### మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో

..మిగతా 2లో

## ప్రధాని మోడీతో చిలీ అధ్యక్షుడు భేటీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ

..మిగతా 2లో

## భారీ నష్టాలతో ముగిసిన సూచీలు



### వెన్నాడిన అమెరికా టారిఫ్ భయాలు
### 1400 పాయింట్లకు పైగా క్షీణించిన నిఫ్టీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అమెరికా టారిఫ్‌లు భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడితో సూచీలు భారీగా నష్టపోయాయి. ఇంట్రాడేలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఏకంగా 1400 పాయింట్లకు పైగా క్షీణించగా.. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23,200 మార్క్ దిగువకు చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.5 లక్షల కోట్లు– క్షీణించి రూ.409 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 76,882.58 పాయింట్ల వద్ద నష్టాలతో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 75,912.18 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ..

..మిగతా 2లో



## జర్మన్ యువతిపై అత్యాచారం

### పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం

**హైదరాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం):** హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి,

..మిగతా 2లో



## తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేగా
# బీఆర్ఎస్ రజతోత్సవ సభ

మొదటి పేజీ తరువాయి...

ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# జర్మన్ యువతిపై అత్యాచారం

మొదటి పేజీ తరువాయి...

యువకుడు బయటకు వచ్చారు. మీర్‌పేట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## భారీ నష్టాలతో
# ముగిసిన సూచీలు

మొదటి పేజీ తరువాయి...

చివరికి 1390.41 పాయింట్ల నష్టంతో 76,024.51 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 353.65 పాయింట్ల నష్టంతో 23,165 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ప్రతీకార టారిఫ్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 2న తుది నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దేశీయ ఐటీ కంపెనీలకు అమెరికా నుంచే ప్రధానంగా ఆదాయం వస్తుంది. అలాంటిది అమెరికాలో ఐటీ-కి ఆశించిన మేర డిమాండ్ ఉండకపోవచ్చనే అంచనాలతో ఐటీ- స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ-, హెచ్‌సీఎల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఇటీ-వల 70 డాలర్ల వద్ద ట్రేడయిన బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర మళ్లీ 75 డాలర్ల స్థాయికి చేరింది. భారత్ చమురును ప్రధానంగా దిగుమతి చేసుకునే దేశం కావడంతో మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇటీ-వల దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా 8 సెషన్లలో దాదాపు 5 శాతానికి పైగా పెరిగాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం కూడా మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లలో అమ్మకాలు సూచీలను డీలాపడేలా చేశాయి. వొడాఫోన్ ఐడియాలో వాటాను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతించడంతో ఆ టెలికాం కంపెనీ షేర్లు నేడు 20 శాతం మేర రాణించాయి. స్పెక్ట్రమ్ కోసం వొడాఫోన్ ఐడియా చెల్లించాల్సిన మొత్తానికి సంబంధించి తాజాగా ఈక్విటీ- షేర్లను ప్రభుత్వానికి కేటాయిస్తున్నట్లు- సంస్థ తెలిపింది. వొడాఫోన్ ఐడియాలో ప్రభుత్వానికి 22.6 శాతం వాటా ఉండగా.. అది తాజాగా 49 శాతానికి పెరిగింది.

## ప్రధాని మోడీతో
# చిలీ అధ్యక్షుడు భేటీ

మొదటి పేజీ తరువాయి...

రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు- సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# హామీల అమలులో రేవంత్ విఫలం

### ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధిలేని ప్రభుత్వం
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం): రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు. నాట్ల సీజన్‌లో కేసీఆర్ రైతులకు రైతు బంధు అందించారని, కానీ రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా అందించలేకపోయారని హరీష్ రావు ఆరోపించారు. మోసపూరిత పాలననే విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతులను అన్ని కోణాల్లో దగా చేస్తున్నారని ఆరోపించారు.రుణమాఫీ వాగ్దానం ఇంకా నెరవేరలేదు. ఇందిరమ్మ భరోసా పథకం కేవలం మాటలకే పరిమితమైంది. హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగానే, అసెంబ్లీలో ప్రకటించినట్లుగానే రైతు భరోసా నిధులు అందించే వరకు బీఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తూనే ఉంటు-ంది. ప్రజల్లో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటుందని హరీష్ రావు హెచ్చరించారు.

## నేడు పార్లమెంట్ ముందుకు
# వక్ఫ్ బిల్లు

మొదటి పేజీ తరువాయి...




ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీయూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందన్నారు . ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు.వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

# భారత్ -చీనీ భాయీభాయీ

### జిన్‌పింగ్ ఆశాభావం



బీజింగ్, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం): చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్, చీనీ భాయీభాయీ అన్న నినాదాన్ని తెరపైకి తెచ్చారు. ఇరుదేశాలు మరింత సన్నిహితంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. భారత్- చైనా దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన పరస్పర స్నేహం కోసం చేయిచాచరు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పరస్పర అభినందన సందేశాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు ఏనుగు- డ్రాగన్‌లా అభివృద్ధి చెందాలని అన్నారు. 2020లో తూర్పు లద్దాఖ్‌లో సైనికుల మధ్య తీవ్ర ఘర్షణతో ఇరు దేశాల మధ్య స్తంభించిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం చోటు-చేసుకోవడం విశేషం. పొరుగు దేశాలు శాంతియుతంగా ఉండేందుకు మార్గాలను అన్వేషించాలన్న జిన్‌పింగ్.. కీలకమైన అంతర్జాతీయ వ్యవహారాల్లో సంప్రదింపులు, సమన్వయాన్ని మరింతగా పెంచుకొనేందుకు, సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని సంయుక్తంగా కాపాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు.. భారత్- చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి నేటికి 75 ఏళ్లు అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి గువో జియాకున్ అన్నారు. చైనా అధ్యక్షుడు, ప్రధాని.. భారత రాష్ట్రపతి, ప్రధానిలతో అభినందన సందేశాలు ఇచ్చిపుచ్చుకున్నట్లు- మీడియా సమావేశంలో వెల్లడించారు. రెండు దేశాలూ పురాతన నాగరికతలు కలిగి ఉన్నాయని, ప్రధానంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు అన్నారు. గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన సభ్యులైన ఇరు దేశాలూ ఆధునికీకరణలో కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు.

## మయన్మార్‌లో
# కొనసాగుతున్న సహాయక చర్యలు

### 2,719 మంది మృత్యువాత..
### 441 మంది గల్లంతు



న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం): మయన్మార్ భూకంప మృతుల సంఖ్య అంతకంతకూపెరుగుతోంది. శుక్రవారం భూకంపం సంభవించిన ప్రాంతంలో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. శిథిలాలను తొలగించినా కొద్ది మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇప్పటివరకు 2,719 మంది మృతదేహాలను వెలికితీశారు. స్థానిక మీడియా తాజాగా ఈ విషయాన్ని వెల్లడించింది. మృతుల్లో 5 ఏళ్లలోపు చిన్నారులు 50 మంది ఉన్నారని తెలిపింది. మరో 4,521 మంది గాయపడ్డారని, ఇంకో 441 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉందని పేర్కొంది. ఇప్పటికే సైనిక పాలన, అంతర్యుద్ధాలతో మగ్గిపోతున్న మయన్మార్‌పై గత శుక్రవానం సంభవించిన భూకంపం తీవ్ర ప్రభావాన్ని చూపించింది. భారీగా ప్రాణ, ఆస్తి నష్టానికి కారణమైంది. కొన్ని ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవడం కూడా కష్టంగా ఉంది. దాంతో శిథిలాల కింద చిక్కుకున్న వారిని బయటికి తీసుకురావడం ఆలస్యమవుతోంది. మాండలే వీధుల్లో మృతదేహాలు కుళ్లిపోతుండటంతో దుర్గంధం వెలువడుతోంది. మండుటెండలో ఉత్త చేతులతో, చిన్నచిన్న పారలతో శిథిలాలను తొలగిస్తూ ఎవరైనా ప్రాణాలతో ఉన్నారేమో తెలుసుకునేందుకు స్థానిక ప్రజలు ప్రయత్నిస్తు న్నారు. మాండలే ప్రాంతంలోనే ఓ ప్రీస్కూల్ కూలిపోవడంతో 50 మంది చిన్నారులు, ఇద్దరు టీ-చర్లు చనిపోయారని ఐరాస సిబ్బంది వెల్లడించారు. వివిధ దేశాల నుంచి వస్తోన్న సహాయక బృందాలు భూకంప ప్రాంతాలకు వెళ్లేందుకు ఆయా చోట్ల ప్రభుత్వ, తిరుగుబాటు- దళాల మధ్య జరుగుతోన్న ఘర్షణలు అవరోధంగా మారాయి. ఈ పరిణామాల మధ్య మృతుల సంఖ్య ఎంతకు చేరుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, నీరు, షెల్టర్ తక్షణమే అందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న బృందాలు పిలుపునిస్తున్నాయి.

# సెంట్రల్ యూనివర్శిటీ భూములను వేలం వేయవద్దు

## వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి నాయకుడు రాజ్ కుమార్

బుద్వేల్, ఏప్రిల్1(ప్రభాత ఉదయం) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములపై రాకసి డేగ కన్ను పడిందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం సెంట్రల్ యూనివర్శిటీ భూముల చదును ను వ్యతిరేకిస్తు జరిగిన నిరసనలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ, జీవనోపాధి కల్పించడం చేతకాక జీవ వైవిద్యాన్ని దెబ్బదిస్తున్న ప్రభుత్వాలకు ప్రజలు, మేధావులు, విద్యార్థులు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. గత సంవత్సరం అగ్రి వర్శిటీ భూముల మీద జూలుం ప్రదర్శించి విద్యార్థుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిన హై కోర్టుకు కేటాయిం చిన ప్రభుత్వం ఇప్పుడు హెచ్సీయు భూములను చదును చేసి వేలం వేయాలని చూస్తున్నదన్నారు. మన దేశంలో ఉన్న జీవీ పంత్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ కి 12,611 ఎకరాలు, హర్యానాలో ఉన్న చౌదరి చరణ్ సింగ్ హర్యానా అగ్రికల్చరల్ యూనివర్శిటీకి 8645 ఎకరాలు, బెనారస్ హిందు యూనివర్శిటీకి నాలుగువేల ఎకరాలు, పంజాబ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ 1510 ఎకరాలు కలిగి ఉండి ప్రయోగాత్మకమైన పరిశోధనలు చేసి ఆయా రాష్ట్రాన్ని ప్రగతి పదంలో తీసుకువెళ్లేలాగా, ర్యాకింగ్ లో కూడా మనకంటే ముందుండి ఆదర్శంగా ఉండటం కనిపిస్తునే ఉందన్నారు. ప్రభుత్వాలు అందజేసే ఉచితాలను నెరవేర్చడానికి యూనివర్శిటీ భూములను వేలం వేయడం, యువతను రోడ్లు ఎక్కేటట్లు చేయడం ముమ్మాటికి సిగ్గు చేటు అన్నారు. యూనివర్శిటీ ల మీద పెట్టే ప్రతి పైసా యువతకు బంగారు బాటలు వేసే విదంగా, దేశ పురోగతిని పెంచే విదంగా దోహద పడతాయన్నారు. పరిశోధనల మీద పెట్టే ప్రతి పైసా పెట్టుబడి అవుతుందని, వృదా కాదన్నారు. విశ్వవిద్యాలయాలను పరిశోధనా, జాన కేంద్రాలుగా మార్చడానికి మరో 50 ఎకరాలు అదనంగా కేటాయిస్తు విందిరమ్మ కలల్ని నెరవేర్చాలని కోరారు.


రాజ్ కుమార్


నిరసనలో పాల్గొన్న రాజ్ కుమార్



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన

### మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి


కూకట్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ , సీఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తితో మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచన మేరకు, కూకట్ పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్ బి డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బి ఆర్ ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి.బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమున, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.




## దేశంలో అన్ని రాష్ట్రాల్లో పేదలకు అన్న బియ్యం

### బిజెపి నాయకులు నిరుడు శేఖర్ ముదిరాజ్

బండ్లగూడ, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందజేస్తుందని మన రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందజేస్తుందని బిజెపి నాయకులు నిరుడు శేఖర్ ముదిరాజ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తామే ఉచితంగా అందజేస్తున్నామని ప్రకటించుకోవడం దురదృష్టకరమని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆరోపించారు. కేంద్రం ప్రతి ఒక్కరికి 5 కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కిలో చొప్పున మొత్తం ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తాంబే చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు మోడీ ప్రభుత్వం కరోనా సమయం నుండి ఉచితంగా ఈ పథకాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క కిలో బియ్యం ఇచ్చి తామే అందిస్తున్న అని ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.





ఈ నెల 11న రాజేంద్రనగర్ లో నిర్వహించనున్న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడకలను రావాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న పూలే జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారి శంకర్, ముడుమాల శ్రీకాంత్, తదితరులు రాష్ట్ర ముదిరాజ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను కలసి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు

బుద్వేల్, ప్రభాత ఉదయం





బుద్వేల్ రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ

## రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ

బుద్వేల్, ఏప్రిల్ 3 (ప్రభాత ఉదయం): రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని బస్తీలలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నారు. మొదటి రోజుల కావడంతో రాజేంద్రనగర్, బుద్వేల్ తదితర ప్రాంతాలలో రద్దీ ఎక్కువగ కనిపించలేదు. రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషకరమైన విషయమని లబ్దిదారులు గుర్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూలు

### డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

బుద్వేల్, ఏప్రిల్1(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ లో మార్చి 31నాటికి రూ. 53.34 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ తెలిపారు. గత సంవత్సరం రూ.51కోట్లు ఆస్తి పన్ను వసూలు చేశామన్నారు. ఈ సంవత్సరం రూ.2.5కోట్లు అధనంగా ఆస్తిపన్నును వసూలు చేయడం జరిగిందన్నారు. మార్చి 31వ తేదీ ఒక్క రోజే రూ.3.5 కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ నెలలో ఆస్తి పన్ను చెల్లించేవారికి 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆస్తి పన్ను చెల్లించిన టాక్స్ పేయర్కు, మంచిగా పనిచేసిన రెవెన్యూ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఆస్తి పన్ను వసూలులో సహకరించిన రాజకీయ నాయకులు, మీడియా ప్రతినిధులు, పుర ప్రజలకు దన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.






## కాంగ్రెస్ ప్రభుత్వ తీరు సొమ్మొకడిది సోకొకడిది అన్న మాదిరిగా తయారైంది

### పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య

శంషాబాద్, ఏప్రిల్ 1( ప్రభాత ఉదయం) రాష్ట్ర ప్రభుత్వం తీరు సొమ్మొకడిది సోకొకడిది అన్న మాదిరిగా తయారైందని శంషాబాద్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు, పెద్ద తూప్రా మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య ఏద్దెవా చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం తమది అని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న బియ్యం పథకానికి కేంద్ర ప్రభుత్వం కిలోపు 40 రూపాయలు ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం పది రూపాయలు మాత్రమే భరిస్తుందని ప్రచారంలో మాత్రం తాము ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం పట్ల ఆయన తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సొమ్మొకడిది సోకొకడిది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానం మారిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ఉచిత బియ్యం పథకాన్ని గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా పంపిణీ చేస్తుండగా ఈ పథకం తమది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని చిటికెల వెంకటయ్య అన్నారు.

## పెద్ద తూప్రా తండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన జ్ఞానేశ్వర్ ముదిరాజ్

### విజేతలకు బహుమతులు అందజేసిన సాత్విక్ నాయక్

శంషాబాద్, ఏప్రిల్ 1( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలంలోని పెద్ద తూప్రా తండాలో నిర్వహించిన కేతావత్ నర్సింగ్ నాయక్ స్మారక క్రికెట్ టోర్నమెంటులో విజేతలకు ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్ బహుమతులను అందజేశారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ ఎస్టీసెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్. పెద్ద తూప్రా తండా మాజీ ఉపసర్పంచ్ సాత్విక్ నాయకుల తండ్రి నర్సింగ్ నాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పెద్దత్తండ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ఏర్పాటు చేశారు. తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మంగళవారం ఉదయం క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. టోర్నమెంట్ విజేతలకు సాత్విక్ నాయక్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. పెద్ద తూప్రా మాజీ సర్పంచులు అసలీ రాములు నాయక్. బిక్యా నాయక్. తదితరులు పాల్గొన్నారు.






బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం రాజేం ద్రనగర్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క నర్సింహ్మారెడ్డి, వై. శ్రీధర్, జి.బాబురావు, యాదగిరి, వై.గోపాల్ లు పాల్గొన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

## ప్రభుత్వం నడపడం చేత కాక సెంట్రల్ యూనివర్శిటీ భూముల అమ్మకం

### బీజేపీ నేత తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, ఏప్రిల్1(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి ని మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ ప్రగతి కాలనీలోని తన నివాసంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను చదును చేయకుండ అడ్డుకుంటారని ముందస్తు చర్యగా పోలీసులు అయనను ఇంటి వద్ద అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ సెంట్రల్ యూనియన్ భూమ లను టీజీ ఐఐసీ ఆధ్వర్యంలో అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య రాత్రింబగళ్లు అడవి లా ఉన్న ప్రాంతాలను చదును చేస్తున్నారన్నారు. అరుదైన జంతు, వృక్ష సంపద కలిగిన అందమైన ప్రాంతాలను జేసీబీ లతో నలువైపులా చుట్టుముట్టి యూనివర్శిటీ లోని అడవులను పోలిన భూములను నామరూపాలు లేకుండ చేస్తున్నారన్నారు. అడవి ని మైదానంగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు వేలం లో కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిను బిన్నారన్నారు. ప్రభుత్వాన్ని నడపడం కోసం యూనివర్శిటీ భూములను అమ్ముకోవడం లాంటి దరిద్రమైన పరిపాలన ఎందుకు అని ప్రశ్నించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలసి హెచ్సీయు భూముల వేలాన్ని అడ్డు కుంటామని హెచ్చరించారు.


గృహ నిర్బంధంలో బీజేపీ నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి

## బీజేపీ నాయకుడు బాస్కర్ యాదవ్‌కు పితృ వియోగం

బుద్వేల్, ఏప్రిల్ (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ నాయకుడు భాస్కర్ యాదవ్ తండ్రి సహదేవ్ యాదవ్ (70) బ్రేయిన్ స్ట్రోక్ కు గురై మంగళవారం రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీలోని తన నివాసంలో మృతి చెందారు. ఆయన మరణవార్త గురించి తెలుసుకున్న పలువురు బీజేపీ నాయకులు సహదేవ్ యాదవ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాజేంద్రనగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.


సహదేవ్ యాదవ్



## గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం)గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను మంగళవారం జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ఆకస్మిక%శీ%గా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్ లను మరియు సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదు పై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్సై కి సూచించారు. నిత్యం ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ బీట్ సిబ్బందిని పెంచి పట్టణం లో ఎలాంటి నేరాలు జరగకుండా నిఘా పెంచాలని, పగలు వేళల్లో తిరిగే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అలర్ట్ గా ఉ ండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలు కోర్టు అనుమతి తీసుకొని డిస్పోజల్ చెయ్యాలని ఎస్సై కళ్యాణ్ కుమార్ ను ఆదేశించారు.ఎస్పి వెంటా గద్వాల డి.ఎస్పి వై.మోగిలయ్య, సిఐ టి. శ్రీను ఉన్నారు.



## చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దర్శించుకున్న న్యాయమూర్తి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) ధరూర్ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం గద్వాల కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమ పూజిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వహించే తీర్థ ప్రసాదాలు అందజేశారు.




ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## ప్రజా సేవలో నిరంతరం అంత సమస్యలు పరిష్కరిస్తా

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### మచ్చ బొల్లారం స్మశాన వాటికలో అక్రమ డంపింగ్ యార్డ్ తొలగింపుకు

### ఎమ్మెల్యే కృషి .. కృతజ్ఞతలు తెలిపిన బస్తివాసులు

మల్కాజిగిరి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) మచ్చ బొల్లారం స్మశానవాటికలో అక్రమ డంపింగ్ యార్డు తొలగింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. డంపింగ్ యార్డులో ప్లాస్టిక్ దందా నిర్వహించడం కోసం హిందూ స్మశానవాటికను కబ్జా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఏకంగా చెత్తలోనే కూర్చుని ధర్నా ఎమ్మెల్యే ధర్నా చేయడంతో మచ్చబొల్లారం డంపింగ్ యార్డు సమస్య రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లిందని స్థానికులు అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సహకారం ఉంటే సమస్య పరిష్కారమవుతుందని, అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఎన్నో సమస్యలున్నాయని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన భాధ్యత ప్రజల పై ఉందని, ప్రజలు కూడా ముందుకు రావాలని, తను చేస్తున్న పోరాటంలో ప్రజలు కూడా ముందుకు రావాలని కోరారు.

## సోషల్ మీడియాలో తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### గద్వాల్ సిఐ టి.శ్రీను




గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం)గతంలో జరిగిన వివాదాలను పరిష్కరించబడి ప్రశాంతంగా ఉన్నప్పటికీ వాటికి సంబంధించిన వీడియోలను మరల సోషియల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడూ కథనాలను పోస్టు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని గద్వాల్ సిఐ టి.శ్రీను హెచ్చరించారు. ఈ సందర్భంగా సిఐ టి.శ్రీను మాట్లాడుతూ... మూడు సంవత్సరాల క్రితం కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో వివాదం నెలకొన్నగా గ్రామ పెద్దలు, రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు సమస్యను శాంతియుతంగా పరిష్కరించి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్న సమయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా అప్పటి పాత వీడియోలను ఇటీవల సోషల్ మీడియాలో మరలా పోస్టు చేస్తూ ఫేక్ న్యూస్ వైరల్ చేస్తున్నారని అన్నారు. తప్పుడు వార్తలను సోషల్ మీడియా పోస్టు చేసే వారి పై ఐటి సెల్ నిఘా దృష్టి పెట్టిందని, వారిని గుర్తించి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోషల్ మీడియా లోఎవ్వరు కూడా ఫేక్ న్యూస్ ను సర్క్యులేట్ చేయవద్దని, నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రతి పేద మహిళలకు సన్న బియ్యంతో కడుపు నిండాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష

### దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది

### టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) పౌరసరఫరాల శాఖ తెలంగాణ ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా హాజరై, కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్, అల్లాపూర్ డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, ఎండి మొయినుద్దీన్ ఆధ్వర్యంలో పలు రేషన్ షాప్ లలో తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలకు సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబ కడుపునింపాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి చేస్తుంది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సన్న బియ్యం అంటే కేవలం ధనవంతుల తినే ఆహారం గా వుండే, పేదవాడికి అందని ద్రాక్షగా ఉన్న సన్నబియ్యం. అన్నం అంటే పేదలు కేవలం పండుగల సమయంలో తినే రోజులు పోయాయి, నేడు ప్రతి గృహంలో సన్నబియ్యం. ఇది పేదల పక్షం, సంక్షేమ ప్రభుత్వ విజయం. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్టాన్ని అప్పుల రాష్తంగా చేసినప్పటికీ, గడిచిన 10ఏళ్లలో విధ్వంసం సృష్టించినప్పటికీ అన్నింటీని అదిగమించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. మంచి పని చేస్తే మమ్మల్ని అభినందించాల్సింది పోయి, బీజేపీ కోడి గుడ్డు మీద ఈకలు పీకే రాజకీయం మొదలుపెట్టింది అన్నారు. పండుగ రోజు కూడా పచ్చి అబద్దాలతో బీజేపీ కి చెందిన కేంద్రమంత్రి ఒక్కరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించారు. రేషన్ షాపులో మోదీ ఫోటో పెట్టాలని అయన వితండవాదం చేస్తున్నారు. బీజేపీ భాగస్వామిగా ఉన్న పక్క రాష్టంలో కేవలం ముఖ్య మంత్రి ఫోటో ఉంది కానీ ప్రధాన మంత్రి మోదీ లేదనే విషయం తెలియనిది కాదు, మరి తెలంగాణాలో మోదీ ఫోటో ఎందుకు పెట్టాలో వారే చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పథకాల ద్వారా ప్రజలకు చేరువ అయితే తమ పార్టీని ప్రజలు దూరంగా పెడతారని బీజేపీ నేతలు భావించడం వల్లనే ఇలాంటి అర్థం పర్థం లేని డిమాండ్లతో ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణాలో ఉన్న ప్రతి పేద ఇంటికి నెల నెలా సన్న బియ్యం అందించే యజ్ఞానికి సబ్బండ వర్గాలు సహకరిస్తాయని, ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాలను ప్రజలే తిప్పికొడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, డివిజన్ ల మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, భారతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు నాగరాజు, సాధు ప్రతాప్ రెడ్డి, రంగారావు, సుంకన్న, మస్తాన్ రెడ్డి, జమీర్ సాహెబ్, సీనియర్ మహిళా నాయకురాళ్లు స్వరూప, బండి సుధ, మరియు అబ్దుల్లా, రవి ముదిరాజ్, గిరిధర్, సురేందర్, నందు సతీష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### పేదల అభ్యున్నతికి ముందు చూపు ఉన్న

# ఏకైక సీఎం రేవంత్ రెడ్డి

### ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం.యుగంధర్ రెడ్డి



కూకట్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ లోని ఒక రేషన్ షాపులో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సన్న బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. పేద ప్రజలు మార్కెట్లో సన్న బియ్యాన్ని కొనలేని పరిస్థితిని గమనించిన ప్రభుత్వం మహత్తరమైన ఆలోచన చేసి పేదలు కూడా సన్న బియ్యం ఎందుకు తినకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముందు చూపు ఆలోచన రావడం ఎంతో అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. పేదల కోసం ముందు చూపు కలిగిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అభివర్ణించారు. ఏప్రిల్ 1న పేదలకు పండగ లాంటిదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డికి రేషన్ షాపు యజమాని వెంకటస్వామి ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ దళిత నేత జెల్లా శివ,చింటు, మనోజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపట్ల నిజనిజాలు నిగ్గుతేల్చి

## దోషులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి

### జోగులంభ గద్వాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు గంజిపేట రాజు




గద్వాల జిల్లా ప్రతినిధి,ఏప్రిల్1(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కేంద్రంలో లి"పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతికి నిరసనగా జోగులాంబ గద్వాల జిల్లా క్రైస్తవ సంఘాలు,అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. మంగళవారం శాంతియుతంగా భారీ నిరసన ర్యాలీ తలపెట్టిన కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ జీల్లా బాధ్యులు బాసు హనుమంతు నాయుడు ఆదేశానుసారం గంజిపేట రాజు హాజరై మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులో భాగంగా. మనిషిని మనిషిగా చూడండి,ప్రేమించండి,మతాల కన్నా మానవత్వం మిన్న,మనిషి వర్ధిల్లాలి,ప్రేమ వర్ధిల్లాలి,జ్ఞానం వర్ధిల్లాలి.సమానత్వ పునాదుల మీద విలువలతో వ్యవస్థ నిర్మాణం కావాలి అని,వ్యవస్థ మార్పు కోసం అనునిత్యం కృషి చేస్తూ,అనేక సభల్లో తన ఉపన్యాసాలతో ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్న మానవతవాది,యువ మేధావిపాస్టర్ ప్రవీణ్ పగడాలని హత్య చేయడం అంటే భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే అన్నారు. ఇటీవల పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సభలకు విజయవాడ నుండి రాజమండ్రి కి వెళుతున్న సమయంలో రాజమండ్రిలో 24 వ తేదీన రాత్రి సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన మృత దేహాన్ని పడేసిన బాధాకరమని తీవ్రంగా ఖండించారు.రాజమండ్రిలోని రోడ్డు పక్కన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృత దేహం మీద బైక్ పడేసి ఉంది మొహం మీద మొత్తం గాయాలు ఉన్నాయి,బైక్ సీట్ మీద రక్తపు మరకలు ఉ న్నాయి.అలాగే పక్కనే చెక్కమీద రక్తపు మరకలు ఉన్నాయి.ఈ సంఘటన యాక్సిడెంట్ అయినట్టు కనిపించడం లేదు కొంతమంది దుండగులు కావాలనే ప్రవీణ్ పథకం ప్రకారం ప్రయాణిస్తున్న సమయంలో హత్య చేసి రోడ్డు పక్కన పడేసి వెళ్లారు అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాస్టర్ ప్రవీణ్ పగడాల ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య ఘటనను హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.సి.బి.ఐ ఎంక్వయిరీ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి. పాస్టర్లకు రక్షణగా ప్రవీణ్ పగడాల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాం అని పేర్కొన్నారు.



## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయి

### అంగులం భూమి కూడా హెచ్ యు సి ది లేదు సుప్రీం కోర్టులో నిరూపించిన ప్రభుత్వం

### 400 వందల ఎకరాలు ప్రభుత్వానిదే

### లిటీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 1 (ప్రభాత ఉదయం) విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడానికి బిఆర్ఎస్ బీజేపీ కుట్రలు పన్నుతున్నాయని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రస్తుతం వివాదాలు నెలకున్న భూములను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హెచ్ సియూ స్వాధీనం చేసిందని, దానికి బదులుగా వర్సిటీకి 397 ఎకరాలను బదలాయించిందని స్పష్టం చేసింది. దీని పై అప్పటి రిజిస్టర్ సంతకం చేసారని తెలిపారు. కంచ గచ్చిబౌలిలో వేలానికి ప్రతిపాదించిన 400 ఎకరాల్లో ఒక్క అంగుళం భూమి కూడా హైద్రాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం (హెచ్ సియూ) భూమి లేదని, ఆ భూమిపై యాజమాన్య హక్కు తనదేనని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, సుప్రీంలో కేసు గెలిచి రేవంత్ సర్కారు ఇది తెలంగాణ సంపద అని ఆర్డర్ తేగానే ఆర్తనాదాలు, ఆహాకారాలు మొదలయ్యాయి. కొంత మంది రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం, స్థిరాస్తి వ్యాపారాల ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ప్రజా అవసరాల కోసం కేటాయిస్తామంటే ఓర్చుకోలేకపోతున్నారు. కేటీర్ కి అస్సలు భూముల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ధరణి పేరుతో దొంగ పత్రాలు సృష్టించి, లక్షల ఎకరాల భూములు ఆక్రమించుకొని అమ్ముకున్నారు. 19ఏళ్లుగా భూములు వివాదంలో ఉన్నందున చెట్లు పెరిగాయి, అటవీ భూములంటూ తప్పుదారి పట్టిస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. విద్యార్థులను రెచ్చగొడుతున్నారు, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కూడా గమనించాలని మీరు యూనివర్సిటీలో చదువుకోవాలి మనకు కష్టం వచ్చినపుడు, మనకు సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వాన్ని నిలదీయాలని మేమంతా కూడా విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాము అని అన్నారు. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో 10 సంవత్సరాల ఆర్థిక విధ్వంశాన్ని చక్కదిద్దుతూ విజ్ఞతతో ముందడుగు వేస్తుంది అన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. “RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608